रीजिस्ट्री सं डी — २२१
Registered No. D - 221
రిజిస్ట్రీ సంఖ్య డి - 221

[Price Rs. 5.00 Paise.
మూల్యము : రూ. 5.00 పైసలు.

सत्यमेव जयते

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
## EXTRAORDINARY
అసాధారణ

भाग XVI अनुभाग 1
## Part XVI Section 1
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं. २ | नई दिल्ली | सोमवार | १८ जून, २००१ / १२ ज्येष्ठा, भं १९२३ शक | खंड १२ |
| No. 2 | New Delhi | Monday | 18th June, 2001 / 12th Jyestta Bha, 1923 Saka | Vol. 12 |
| సంఖ్య 2 | న్యూఢిల్లీ | సోమవారము | 18 జూన్, 2001 / 12 జ్యేష్ఠ, బ. 1023 శక | సంపుటము. 12 |

## MINISTRY OF LAW AND JUSTICE
## LEGISLATIVE DEPARTMENT

*New Delhi, 13th September, 2000 / 15 Bhadrapadh,* Shu 1922 Saka

The Translation in Telugu of the following, namely :–

(1) The Child Marriage Restraint Act, 1929 (Act No. 19 of 1929); (2) The Dramatic Performances Act, 1876 (Act No. 19 of 1876); (3) The Dakshina Bharat Hindi Prachar Sabha Act, 1964 (Act No. 14 of 1964); (4) The Hindu Marriages (Validation of proceedings) Act, 1960 (Act No. 19 of 1960); (5) The Hindu Inheritance (Removal of Disabilities) Act, 1928 (Act No. 12 of 1928); (6) The Hindu Gains of Learning Act, 1930 (Act No. 30 of 1930); (7) The State Acquisition of Lands for Union purposes (Validation) Act, 1954 (Act No. 23 of 1954) and (8) The Professions Tax Limitation (Amendment and Validation) Act 1940 (Act No. 61 of 1949) are hereby published under the authority of the President and shall be deemed to be the authoritative texts thereof in Telugu under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (50 of 1973).

శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

(శాసన నిర్మాణ విభాగము)

*న్యూఢిల్లీ, 13 సెప్టెంబర్, 2000 / 15 భాద్రపద, శు. 1922 శక*

ఈ క్రింది చట్టములు ; అనగా :-

(1) ది చైల్డ్ మ్యారేజ్ రెస్‌ట్రెయింట్ యాక్టు, 1929 (1929 లోని 19వ చట్టము); (2) ది డ్రామాటిక్ పర్‌ఫార్‌మెన్‌సెస్ యాక్టు, 1876 (1876లోని 19వ చట్టము); (3) ది దక్షిణ భారత హిందీ ప్రచార సభ యాక్టు, 1964 (1964లోని 14వ చట్టము); (4) ది హిందూ మ్యారేజెస్ (వ్యాలిడేషన్ ఆఫ్ ప్రొసీడింగ్సు) యాక్టు, 1960 (1960లోని 19వ చట్టము); (5) ది హిందూ ఇన్‌హెరిటెన్స్ (రిమూవల్ ఆఫ్ డిస్ఎబిలిటీస్) యాక్టు, 1928 (1928లోని 12వ చట్టము); (6) ది హిందూ గేన్స్ ఆఫ్ లెర్నింగ్ యాక్టు, 1930 (1930లోని 30వ చట్టము); (7) ది స్టేట్ అక్విజేషన్ ఆఫ్ ల్యాండ్స్ ఫర్ యూనియన్ పర్‌పొసెస్ (వ్యాలిడేషన్) యాక్టు, 1954 (1954లోని 23వ చట్టము); మరియు (8) ది ప్రొఫెషన్స్ ట్యాక్స్‌లిమిటేషన్ (ఎమెండ్‌మెంట్ అండ్ వ్యాలిడేషన్) యాక్టు, 1949 (1949లోని 61వ చట్టము); యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# బాల్య వివాహ నిరోధ చట్టము, 1929

## (1929 లోని 19వ చట్టము)

(1 అక్టోబరు, 1929)

### బాల్య వివాహములను నిరోధించుటకైన చట్టము

బాల్య వివాహములను నిరోధించుట ఉపయుక్తమైనందున ఇందుమూలముగా ఈ క్రింది విధముగా శాసనము చేయడమైనది:-

1. (1) ఈ చట్టమును బాల్య వివాహ నిరోధ చట్టము, 1929 అని పేర్కొన వచ్చును. సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

(2) ఇది జమ్మూ కాశ్మీరు రాజ్యము మినహా, యావద్భారత దేశమునకు విస్తరించును, భారత దేశమునకు వెలుపలనున్నట్టి మరియు భారత దేశము నుండి వెడలినట్టి వారితో సహా భారతదేశ పౌరులందరికి ఇది వర్తించును.

అయితే, ఈ చట్టములో నున్నదేదియు సంఘ రాజ్యక్షేత్రమైన పాండిచ్చేరి యొక్క రినోన్‌కాంట్లకు వర్తించదు.

(3) ఇది 1930 ఏప్రిల్ మొదటి దినమున అమలులోనికి వచ్చును.

2. ఈ చట్టములో విషయగతమైన లేక సందర్భగతమైన వైరుధ్యమేదేని ఉన్ననే తప్ప,— నిర్వచనములు.

(ఎ) 'బిడ్డ' అనగా పురుషుడైనచో ఇరువది ఒక సంవత్సరములు నిండని వ్యక్తి అనియు స్త్రీయైనచో పదునెనిమిది సంవత్సరములు నిండని వ్యక్తియనియు అర్థము;

(బి) 'బాల్య వివాహము' అనగా వివాహము చేసికొను ఉభయ పక్షములలో ఏ ఒకరైనను బిడ్డగా ఉన్నట్టి వివాహము అని అర్థము;

(సి) 'వివాహము చేసికొను పక్షము' అనగా జరిగిన లేక జరుగనున్న వివాహము యొక్క పక్షములలో ఎవరో ఒకరు అని అర్థము; మరియు

(డి) 'మైనరు' అనగా పదునెనిమిది సంవత్సరములు నిండని స్త్రీ లేక పురుషుడు అని అర్థము.

3. పదునెనిమిది సంవత్సరములు నిండియు ఇరువదియొక్క సంవత్సరములు నిండని ప్రాయముగల ఏ పురుషుడైనను, బాల్య వివాహము చేసికొనినచో, పదునైదు దినముల దాక ఉండగల సాధారణ కారాగారవాసముతో లేక వేయి రూపాయల దాక ఉండగల జుర్మానాతో, లేక ఈ రెండింటితో శిక్షింపబడగియుండును. బాల్య వివాహము చేసికొనిన ఇరువది ఒక సంవత్సరముల వయస్సు నిండని పురుషునకు శిక్ష.

4. ఇరువదియొక్క సంవత్సరములు నిండిన ప్రాయముగల ఏ పురుషుడైనను బాల్య వివాహము చేసికొనినచో మూడు మాసముల దాక ఉండగల సాధారణ కారాగారవాసముతో శిక్షింపబడగియుండును, మరియు జుర్మానా విధింపునకు కూడా పాత్రుడగును. బాల్య వివాహము చేసికొనిన ఇరువదియొక్క సంవత్సరములు నిండిన ప్రాయము గల పురుషునికి శిక్ష.

బాల్య వివాహమును జరిపినందుకు శిక్ష.

5. ఏదేని బాల్య వివాహమును జరిపిన లేక నిర్వహించిన లేక దానికి అధ్వర్యమువహించిన ఎవరేని వ్యక్తి, ఆ వివాహము బాల్య వివాహము కాదని తాను విశ్వసించుటకు ఆధారము గలదని అతడు రుజువు చేసిననే తప్ప, మూడు మాసముల దాక ఉండగల సాధారణ కారాగారవాసముతో శిక్షింపదగియుండును మరియు జుర్మానా విధింపునకు కూడ పాత్రుడగును.

బాల్య వివాహమునందు ప్రమేయము గల తల్లికి, తండ్రికి లేక సంరక్షకునకు శిక్ష.

6. (1) బాల్య వివాహమును ఒక మైనరు చేసికొనినచో అట్టి మైనరుయొక్క తల్లిగా, తండ్రిగా, లేక సంరక్షకుడుగా లేక శాసనసమ్మతమైనట్టి లేక కానట్టి ఏదేని ఇతర హోదాలో, ఆ మైనరు యొక్క బాధ్యతవహించిన వ్యక్తి, ఆ వివాహమును ప్రవర్తింపజేసినచో లేక దానిని అనుమతించినచో లేక తన అజాగ్రత్త వలన దానిని నివారించలేకపోయినచో అట్టి వ్యక్తి మూడు మాసముల దాక ఉండగల సాధారణ కారాగారవాసముతో శిక్షింపదగియుండును మరియు జుర్మానా విధింపునకు కూడా పాత్రుడగును:

అయితే అట్టి వ్యక్తి స్త్రీయైనచో ఆమెకు కారాగారవాస శిక్ష విధించబడరాదు.

(2) బాల్య వివాహమును ఒక మైనరు చేసికొనినచో, తద్విరుద్ధముగా రుజువు చేయబడిననే తప్ప, ఈ పరిచ్ఛేదము నిమిత్తము ఆ మైనరు బాధ్యత వహించి యున్న వ్యక్తి తన అజాగ్రత్తవలన ఆ వివాహమును నివారించలేకపోయినాడని పురోభావన చేయబడవలెను.

అపరాధములు కొన్ని ప్రయోజనముల కొరకు సంజ్ఞేయములైయుండుట.

7. ఈ చట్టము క్రింది అపరాధములకు, క్రిమినల్ ప్రక్రియా స్మృతి, 1973 అవి ఈ క్రింది ప్రయోజనముల కొరకు సంజ్ఞేయ అపరాధములైయుండిన ఎట్లో అట్లే వర్తించును–

(ఎ) అట్టి అపరాధముల దర్యాప్తు కొరకు; మరియు

(బి) (i) ఆ స్మృతిలోని 42వ పరిచ్ఛేదములో నిర్దేశించబడిన విషయములు తప్ప, మరియు

(ii) వారంటు లేకుండ లేక మెజిస్ట్రేటు ఉత్తరువు లేకుండ ఒక వ్యక్తి యొక్క అరెస్టును గూర్చి తప్ప ఇతర విషయముల కొరకు.

ఈ చట్టము క్రింద అధికారిత.

8. క్రిమినల్ ప్రక్రియా స్మృతి, 1973 యొక్క 190వ పరిచ్ఛేదములో ఏమియున్నప్పటికిని, ఈ చట్టము క్రింది ఏ అపరాధమునైనను మహానగర మెజిస్ట్రేటు లేక మొదటి తరగతి న్యాయిక మెజిస్ట్రేటు న్యాయస్థానము తప్ప ఏ న్యాయస్థానమైనను సంజ్ఞానము చేయుటగాని, విచారణ జరుపుటగాని చేయరాదు.

అపరాధములను సంజ్ఞానము చేయు రీతి.

9. ఈ చట్టము క్రింద ఒక అపరాధము ఏ తేదీన చేయబడినదని చెప్పబడినదో ఆ తేదీ నుండి ఒక సంవత్సరము గడిచిన పిమ్మట ఆ అపరాధమును ఏ న్యాయస్థానమైనను సంజ్ఞానము చేయరాదు.

అపరాధములను గూర్చి ప్రారంభిక పరిశీలనలు.

10. ఏదేని అపరాధమును గూర్చిన ఫిర్యాదు, దానిని సంజ్ఞానము చేయుటకు ప్రాధికారము కలిగియున్న ఏదేని న్యాయస్థానమునకు అందగానే ఆ న్యాయస్థానము

ఆ ఫిర్యాదును క్రిమినల్ ప్రక్రియా స్మృతి, 1973 యొక్క 203వ పరిచ్ఛేదము క్రింద కొట్టివేసిననే తప్ప, ఆ స్మృతి యొక్క 202వ పరిచ్ఛేదము క్రింద తానే పరిశీలన చేయవలెను లేక పరిశీలన చేయుమని తన అధీనస్థ మెజిస్ట్రేటును ఆదేశించవలెను.

11. (రద్దు చేయబడినది).

**ఈ చట్టమును ఉల్లంఘించు వివాహమును నిషేధించు వ్యాదేశమును జారీచేయుటకు అధికారము.**

12. (1) ఈ చట్టములో తత్‌విరుద్ధముగా ఏమియున్నప్పటికినీ, ఫిర్యాదు మూలమున గాని, ఇతర విధముగగాని ఒక న్యాయస్థానము సమక్షమున ఉంచబడిన సమాచారము వలన ఈ చట్టమును ఉల్లంఘించునట్టి ఒక బాల్య వివాహము ఏర్పాటు చేయబడినదని గాని, జరుపబడనున్నదని గాని, తాను తృప్తిచెందినచో ఆ న్యాయస్థానము ఈ చట్టము యొక్క పరిచ్ఛేదములు 3, 4, 5 మరియు 6లలో పేర్కొనబడిన వ్యక్తులలో ఏ వ్యక్తిపైనైనను అట్టి వివాహమును నిషేధించు వ్యాదేశమును జారీ చేయవచ్చును.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఏదేని వ్యాదేశము ఏ వ్యక్తిపైనైనను జారీచేయుటకు పూర్వము న్యాయస్థానము, ఆ వ్యక్తికి నోటీసు ఇచ్చి, ఆ వ్యాదేశము జారీచేయబడకుండుటకు గల కారణములను తెలుపుకొనుటకు అతనికి అవకాశమిచ్చిననే తప్ప, ఆ వ్యాదేశమును జారీచేయకూడదు.

(3) న్యాయస్థానము స్వయముగాగాని వ్యథితుడైన ఎవరేని వ్యక్తి పెట్టుకొనిన దరఖాస్తుపైనగాని ఉపపరిచ్ఛేదము (1) క్రింద చేయబడిన ఉత్తరువును దేనినైనను రద్దు చేయవచ్చును లేక మార్చవచ్చును.

(4) అట్టి దరఖాస్తు అందినపుడు, న్యాయస్థానము అట్టి దరఖాస్తుదారునకు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని తన సమక్షమున హాజరగుటకు సత్వర అవకాశమును కల్పించవలెను మరియు న్యాయస్థానము ఆ దరఖాస్తును పూర్ణత: గాని భాగత: గాని త్రోసిపుచ్చినచో, అట్లు చేయుటకుగల కారణములను వ్రాతమూలకముగా రికార్డు చేయవలెను.

(5) ఎవరేని వ్యక్తి, ఈ పరిచ్ఛేద ఉపపరిచ్ఛేదము (1) క్రింద తనపై ఒక వ్యాదేశము జారీచేయబడినదని తెలిసియు, ఆ వ్యాదేశమును అతిక్రమించినచో మూడు మాసముల దాక ఉండగల సాధారణ లేక కఠిన కారాగారవాసముతో లేక వేయి రూపాయల దాక ఉండగల జుర్మానాతో లేక ఈ రెండింటితో శిక్షింపబడవలెను:

అయితే అట్టి వ్యక్తి స్త్రీయైనచో ఆమెకు కారాగారవాస శిక్ష విధింపబడరాదు.